REGD. No. H 18　　విడిప్రతి 0-25 పై.　　22-9-67 శుక్రవారం


# జమీన్ రైతు

సంపుటి 39 ★ స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 38

# మన ఏ. సి. ఇక లేడు, రాడు!

## మహోన్నతుడైన ఆప్తుని ఆత్మీయుని అస్తమయానికి ఏకవ్యక్తిగా విలపించిన సింహపురిమండలం

### రాజకీయరంగంలో నెల్లూరు నిండుతనం నీరవమైపోయింది!



మన ఏ. సి. యిక లేడు, రాడు. నెల్లూరువాడుగా పుట్టి, నిలువెత్తు పెరిగి, నింగిదాకా ఎదిగిన మన ఏ. సి. మళ్లీ యికరాడు. ఆంధ్ర రాజకీయ రంగంలో నిఖరమైన నెల్లూరతనానికి నాలుగు పంద వర్షాలపాటు నిలువుటద్దంగా మెరసిన మన ఒంటే-ఏ.సి. నిర్యాణానికి నెల్లూరు జనం అల్లే విలపించారని చెప్పాలి. లేకుంటే మద్రాసు నుండి కొనిరాబడిన ఆయన భౌతికకాయాన్ని కడసారి చూడాలని కష్టాలుతెంచుకొని వచ్చిన లక్షలాది ప్రజా నమూహానికి అర్థమే లేదనుకోవాలి.



వచ్చారు.

ఏమిటి దీనికి కారణం? సామూహికమైన సన్నివేశాలంటే జనంలో యింకా 'క్రేజ్' పోలేదు- అని ఎట్లా సిద్ధాంతీకరించుకోగలం? ఏమిటి ఏ. సి. వ్యక్తిత్వంలో దాగివున్న కీలకం? విశేషం? ఆయన ఇంతకంటే యింకేం కావాలి మనిషిని అభిమానించడానికి? ఆయన నాయకత్వంలో భాసించే యీ సౌమ్యగుణం, సద్గుణం వల్లనే ఆయన అందరివాడయ్యాడు, అందరికీ ఆప్తుడయ్యాడు, ఆత్మీయుడయ్యాడు, అగ్ర నాయకుడయ్యాడు.

ఇటీవలి ఆంధ్ర రాజకీయ కల్లోలాల తర్వాత రాష్ట్ర హోమ్‌మంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేసిననాటనుండే ఆయనలో లీలగా దారుణమైన క్యాన్సర్ రోగచిహ్నాల ప్రారంభమైంది.

హోమ్ మంత్రి అయ్యాడనేకాని హైదరాబాదులో నాలుగురోజులపాటైనా వుండలేదు. సెక్రెటేరియట్ లో ఆయన

విన్పించింది. ఈ అప్రియమైన విషాదవార్త విని నెల్లూరువివర్ణమైపోయింది. నగరంపై విషాదచ్ఛాయలు క్రమ్ముకున్నాయి. ఎక్కడివారక్కడదుకాణాలుమూసివేశారు. మున్సిపల్ఎన్నికల ప్రచారపు ఒరద వూనుకొనివుండిన నగరవీధులు అల్లే నిల్చిపోయాయి. నెల్లూరు నాడిఅనదగిన ట్రంకురోడ్డో వ్యాపార-సాపార-వాహ్యాళి కోలాహలం బందైపోయింది. నెల్లూరు రోటరీక్లబ్ లోవుండగా యీవిలేఖరి ఈవార్త విన్నాడు. సంతాప సూచకంగా రోటరీ క్లబ్బు సమావేశం వాయిదాపడ్డది.

మూడుదశాబ్దాలపాటు నెల్లూరుటౌనింగ్

నెల్లూరునుంచి మద్రాసు ఆకాశంవైపు దృష్టి కొనసాగింది. మద్రాసు నర్సింగ్ హోమ్‌లో కన్నుమూసిన ఏ. సి. చుట్టూ చేరివుండిన కుటుంబసభ్యులు గొల్లుమన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ వచ్చి తన సానుతాపం ప్రకటించారు. మద్రాసు ముఖ్యమంత్రి అణ్ణాదురై సంతాప సూచకంగా ఏ. సి. భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచిపోయారు. కేంద్ర మంత్రి కె. వి. రఘునాథరెడ్డి, కె. రఘురామయ్యగారలు ప్రక్కనేవున్నారు.

జనార్ణవంగానే వుండింది. నగరంలోవున్న పోలీసు జనాభా అంతా కూడా అక్కడే వుండింది, 'తమ మంత్రి' అంత్యక్రియల కోసం ఏర్పాటు చేయడంలో నిమగ్నమై వుండింది. రాత్రి రెండు గంటల సమయం దాటిన తర్వాత 'ఏ. సి.' వున్న పోలీస్ వ్యాను వచ్చింది.



ఎక్కడో పైనవున్న గగనం నుండి కూడా నాలుగుఅశ్రుబిందువులు వల్చగారాలాయి.

అంతమంది జనమూ వరసగా పోలీస్ ఏర్పర్చిన 'క్యూ' లో చేరి ఏ. సి. భౌతిక కాయాన్ని కడసారి కన్నులారా కన్నీటి తెరలమధ్య దర్శిస్తూవెళ్ళారు. తెల్లవార్లూ ఆ మైదానంలో ఆ జనం అట్లనే వున్నారు.



రాజలాంఛనాలతో అంతిమయాత్రకు బయలుదేరిన ఏ. సి. భౌతికకాయం —ఫోటో: ఎతిరాజ్.

ఎ.సి. మహాభయంకరమైన క్యాన్సర్‌వ్యాధితో పోరాడి మద్రాసులో శాశ్వతంగా కన్ను మూశాడు.

"మనసారధి, మనసచివుడు,
మనవియ్యము, మనసఖుండు,
మనబాంధవుడున్
మనవిభుడు, గురుడు, దేవర,
మనలను దిగనాడిచనియె
మనుజాధీశా"

—అని అలనాడు అర్జునుడు భాగవతంలో కృష్ణ నిర్యాణానికి విలపించినట్లుగా—నెల్లూరు ప్రజలనే అర్జునుడుగా భావించు

ఇటీవలి కాలంలో మొన్న డాక్టరు పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి గారు మరణించినప్పుడు నెల్లూరు పట్టకుండా జనం వచ్చి ఆయన భౌతికకాయానికి అశ్రుతర్పణం చేసినప్పుడు- అప్పుడు కొందరు భావించారు- మళ్లీ యిక యే నెల్లూరు నాయకుడికి యింతటి ప్రజాదరణ- నిర్యాణ మప్పుడుకూడా ద్యోతక మవుతుంది- అని సందేహం వెలిబుచ్చకపోలేదు. కాని ఎ. సి. నిర్యాణానికి అంతకు రెండింతలు, మూడింతలు జనం వచ్చారు. ఒక్క 'క్లాస్' జనమే కాదు, అన్ని 'క్లాసు'ల జనం

దేశానికి ఏ త్యాగాలు చేశాడు? ఏ చరిత్రను సృష్టించాడు? మంత్రి హోదాలో మరణించాడనా? ఇవేవీ కారణాలు కాదు, కాలేవు. మధ్యతరగతి జనాలికి అండగా, కొండగా నిలబడిన ఆయననాయకత్వంలో యిమిడివున్న వాడానాశ గంభీరమైన విశేషమే ఆయనను ప్రజా సమీప వర్తను డుగా చేసింది. తన పలుకుబడిని చేరువ కెళ్లిన అందరికీ పంచిచ్చాడు; తన పలుకుబడితో దగ్గరకెళ్లిన అందరినీఆదుకున్నాడు; తనకు చేతనైన పరిధిలో మనస్ఫూర్తిగా సాయం చేశాడు, చేయూత నిచ్చాడు.

ఆఫీసులోనైనా అడుగుపెట్టినట్టులేదు. ఎమ్మెల్యే క్వార్టర్స్ గదిలోనే ఆయన నివాసం వుంటూవచ్చింది. మంత్రిగా ప్రత్యేక బంగళాఅయినా ఆయన కోరలేదు. కారూ వాడుకోలేదు.

క్యాన్సర్‌వ్యాధిగత ప్రాణిగా మద్రాసులోనే చికిత్సపొందుతూవచ్చారు. మద్రాసు క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందారు, కోబాల్ట్ ట్రీట్‌మెంట్ కూడా పొందారు. కాస్తస్వస్థత చేకూరిందో లేదో హైదరాబాద్‌కు పయనమైవెళ్లారు. క్యాన్సరిగా ఆదేదికాదు. మళ్లీ మద్రాసుచేరారు. వీరారెడ్డి నర్సింగ్‌హోంలో చేరారు. ఆపరేషన్ చేసి కఫం తీసివేయుబడింది. మాట పడిపోయింది. చూడవచ్చినవారిని చేతి సంజ్ఞలతో, వ్రాతలతో పలకరించేవారు. దాదాపు పదిరోజులకుపైగా ఆయన యిదే ఆందోళనకర పరిస్థితిలో మృత్యువుతో పోరాడుతూనేవచ్చారు. అపజయాలు బొత్తిగా ఎరుగనివాడు కాకపోయినా; వచ్చిన అపజయాలను వేటిని లెక్కచేయని స్వభావం గలిగిన ఎ. సి. భయంకరమైనక్యాన్సర్‌తో పోరాడి పోరాడిఅలసిపోయి కడకు మృత్యువుచేతిలో అపజయం పొందాడు. మొన్న 20 తేది సాయంత్రం 5 గంటలా 40 నిముషాలకు శాశ్వతంగా కన్నుమూశాడు.

ఆలస్యపువార్తలకు పేరుపడ్డ 'ఆకాశవాణి'ఆశ్చర్యకరంగా యీ వార్తను యే ఆలస్యంలేకుండా 6గంటల ప్రాంతీయవార్తల్లోనే

యింటికి నగరం నగరం నడిచివెళ్లింది. ఆనం వెంకటరెడ్డి, సంజీవరెడ్డిగారలు



ఏ.సి. భౌతిక కాయంవద్ద శోక భారంతో అధోముఖుడైన ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి
—ఫోటో: ఎతిరాజ్.

ప్రమాన్పడి కూర్చున్నారు. ఓదార్చేదానికి ఎవరికీ నోరురాలేదు, మాటాపెగల్లేదు. అందరికంఠాలూ మూగబోయాయి. ఎవరు ఎవర్ని ఓదార్చాలి? ఏమని ఓదార్చాలి?

ఎ.సి గారి నిలువెత్తు భౌతికకాయంవిది? మద్రాసునుండి కొనిరాబడుతుందని, ప్రజలసందర్శనార్థం వి.ఆర్. హైస్కూలు మైదానంలో వుంచబడుతుందని మైక్‌లో నగరమంతా ప్రకటించారు.

హైదరాబాదులో పురయ శాసన సభా సభ్యులు కల్సి లోకసభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డికి ఘనంగా సన్మానం చేస్తున్న సందర్భంలో ఎవరో ముఖ్యమంత్రిని ప్రక్కకు పిల్చి ఎ. సి. నిర్యాణ వార్తను వినిపించారు. అంతే; అంతా నిశ్చేష్టులయ్యారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి విమానంలో హైదరాబాదునుండి హుటాహుటి మద్రాసువచ్చి నేరుగా నర్సింగ్‌హోమ్‌కు చేరుకున్నారు.

ఎ. సి. భౌతిక దేహం త్రివర్ణ పతాకం చుట్టినశవపేటికలో వుంచబడి, మద్రాసు పోలీస్ వ్యాన్‌లో రాత్రి 9-45 గంటలకు నెల్లూరుకు బయలుదేరింది.

ఇక్కడ నెల్లూరులో వి. ఆర్. హైస్కూలు ప్రవేశద్వారం ముందు ప్రజల సందర్శనార్థం ఎ. సి. భౌతిక కాయం వుంచేందుకు పుష్పశయ్యా వేదికను అమర్చారు. ఎం. ఎస్. సుబ్బులక్ష్మిగారి శోక గీతాల రికార్డు సంగీతం పెట్టారు. ఆ సంగీతం వింటుంటే జనం గుండెల్లో ఏదో దేవినట్లుగా వుండింది.

ప్రజలు పల్లుపల్లుగా వి. ఆర్. హైస్కూలుమైదానంలో చేరుతూవచ్చారు; రాత్రి 11 అయింది, 12 అయింది. 'ఎ. సి' రాలేదు. ఒంటిగంట అయింది, రాలేదు. అయినాసరే, నడిరేయి దాటినాసరే జనం వస్తూనే వున్నారు; వచ్చి మైదానంలో మూగగా కాచుక్కూర్చుంటూనేవున్నారు. మైదానమంతా దృష్టి పారినంతవరకు




వేయి రాజకీయ స్నేహసాన్నిహిత్య సన్నివేశ స్మృతికెరటాలతో వ్యాకుల చిత్తుడైవున్న లోకసభస్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి. —ఫోటో: ఎతిరాజ్.

పగటిపూట కూడా సరిగా కూయడం రాని మున్సిపల్ సైరను, అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రాణంలేని ఎ. సి. దీర్ఘదేహాన్ని మద్రాసు వ్యాను మోసుకొచ్చి మైదానంలోకి దింపుతుంటగా మూడుసార్లు కుండ పోతగా రోదించింది. ఆజానుబాహుండైన ఎ. సి. సన్నని శవపేటికలో యిమిడిపోయాడు! దాన్ని దించి, పుష్పశయ్యా వేదికపై ఎత్తిపెట్టడం గగనమైపోయింది.

మా గూడూరు విలేఖరి కనుండి చెప్పాడు. తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరులవద్ద కూడా వ్యాన్ ఆపి జనం ఆఖరుసారిగా ప్రాణం వీడిన ఏ. సి. తనువును దర్శించుకొని అశ్రుతర్పణం వదిలారట. ఎ. సి. శవం వున్న వ్యాను వెనుకమొత్తం 26 కార్లు వెంబడించాయట. ఎ. సి. తనువు వెంట మంత్రులెవరూ

—కొరప 7 వ పేజీలో



ప్రియతముడైన ఏ. సి. అంత్య దర్శనానికి తరగని కరగని క్యూలో సాగిపోతున్న వేలాదిప్రజ —ఫోటో: పి. వి. ఎస్. శర్మ.